Office Of The Advisor (Communications)
Government Of Andhra Pradesh

Press Release

# పాలనలో ఏపీ సంస్కరణలు దేశానికే ఆదర్శం

## కేంద్ర అధ్యయన బృంద సభ్యుల ప్రశంస

## సుపరిపాలనా సోపానం ఆర్టీజీ: ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి 20 : ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న వాస్తవిక సమాచార పరిపాలన వ్యవస్థ (రియల్ టైమ్ గవర్నెన్స్) విప్లవాత్మకమైనదని, వినూత్నమైనదని కేంద్ర అధ్యయన బృందం ప్రశంసించింది. ఢిల్లీ లోని కేంద్ర ప్రభుత్వ మానవ వనరులు, శిక్షణ సంస్థ అనుబంధ సంస్థ  ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెక్రటేరియల్ ట్రెయినింగ్ అండ్ మేనేజిమెంట్ ప్రతినిధులు  బాపట్లలో హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందుతూ అందులో భాగంగా మంగళవారం సచివాలయంలోని ఆర్టీజీని పరిశీలించారు.  తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి తమ అనుభవాలను వివరించారు.

తంతి, తపాలా శాఖ  పర్సనల్ ట్రెయినింగ్ విభాగం సెక్షన్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిపాలనలో పారదర్శకత దిశగా తీసుకొచ్చిన ఇ–గవర్నెన్స్, సీఎం కోర్ డ్యాష్ బోర్డు తననెంతో ఆకట్టుకుందన్నారు. పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టులు ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు అద్దంపడుతున్నాయని ప్రశంసించారు. ఆర్టీజీ ద్వారా పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పర్యవేక్షించడం సుపరిపాలనకు నిదర్శనమన్నారు.

సమాచార, ప్రసార శాఖ సెక్షన్ ఆఫీసర్ జ్యోతి స్వరూప్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక పరిపాలన దేశానికే ఆదర్శమన్నారు. పరిపాలనలో వివిధ విభాగాలను కోర్ డ్యాష్ బోర్డు నుంచి  పర్యవేక్షిస్తూ చంద్రబాబు మార్గదర్శనం చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పథకాల ఫలాలు సామాన్యుడికి సైతం అందుబాటులోకి తేవడానికి ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయని భారత ప్రభుత్వం నుంచి ఏపీలో  సాంకేతిక పాలనపై  అధ్యయనానికి వచ్చిన ఓఎస్డీ  మహ్మద్ అష్రాఫ్ అన్నారు. మరో అధికారి పరాస్ సర్వారియా మాట్లాడుతూ సెన్సర్ల ద్వారా వీధిదీపాల నిర్వహణ అద్భుతమన్నారు.

పరిపాలనా సంస్కరణల అధ్యయనానికి ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకొని మంచి అనుభవాలను గడించామని భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధ శాఖ విభాగ అధికారి సంజీవ్ కుమార్ వ్యాఖ్యానించారు.

ప్రజలే ముందు అనే విధానంతో నిర్వహిస్తున్న కాల్ సెంటర్ ద్వారా సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తున్న తీరు తననెంతో ప్రభావితం చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ అధికారి వెంకటరాఘవన్ కొనియాడారు. రక్షణ శాఖలో పనిచేస్తున్న అధికారి  కరుణేశ్ ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఆకర్షణీయంగా వుందని, అతి తక్కువ కాలంలో సచివాలయం నిర్మించడం ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యదక్షతకు నిదర్శనమన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ పరిపాలనలో పాదదర్శకత ద్వారా ప్రజల్లో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై 85% సంతృప్తి సాధించడం తమ లక్ష్యమని, రియల్ టైమ్ వ్యవస్థ ద్వారా నిరంతర పర్యవేక్షణతో ఉత్తమ పరిపాలన అందిస్తున్నట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక పరిపాలన అధ్యయనానికి వచ్చిన కేంద్ర బృంద సభ్యులను అభినందించారు. ఇదిలా ఉంటే ఆర్టీజీ విశేషాలను సీఎంఓలోని ఎన్.ఐ.సీ విభాగం  టెక్నికల్ డైరెక్టర్ ఓఎస్డీ మోహన కృష్ణ కేంద్ర అధ్యయన బృంద సభ్యులకు  పరిచయం చేశారు.